

బాలల
జనవరి 2016
బొమ్మరిల్లు
రూ. 20/-
శ్రీమతి రావినూతల సువర్ణాకన్నన్‌గారి
అద్భుత సీరియల్
విచిత్ర మహల్




# స్నేహం విలువ

– ప్రతాప వెంకట సుబ్బారాయుడు, సికింద్రాబాద్

ఒక అడవిలో వాయసమిత్ర అనే ఒక కాకి వుండేది. దానికి నీలిమ అనే పిల్ల ఉండేది. నీలిమ చాలా చిన్నది. రెక్కలు ఇంకా పూర్తిగా గట్టిపడలేదు. అందుచేత తనుండే గూడు వదలి చెట్టు కొమ్మలపై అటూ ఇటూ నడుస్తుండేది. అయితే విశాలంగా పరచుకున్న ఆ రావి చెట్టుపై ఎన్నో రకాల పక్షులు గూళ్ళు కట్టుకున్నాయి. వాయసమిత్ర అన్నిటితో చక్కని స్నేహం నెరపేది. కాని నీలిమ మాత్రం ఎవ్వరితో సఖ్యంగా వుండేది కాదు. అంతేకాదు అన్నిటితో గిల్లికజ్జాలు పెట్టుకునేది. అలా ప్రవర్తించడం ఎంతమాత్రం మంచిది కాదని... సఖ్యంగా ఉంటేనే కొన్ని సమయాల్లో పనులు సమకూరుతాయని, మనుగడకి మంచితనం.. కలివిడి తనమే ముఖ్యమని ఎన్నో రకాలు చెప్పి చూసింది. కానీ నీలిమ వింటేగా...

ఒకసారి వాయుసమిత్ర రెక్కకి దెబ్బ తగలటంతో ఎగరలేక గూట్లో ఉండిపోయింది. పాపం నీలిమకి ఆకలేయసాగింది. పాపం తల్లికి కూడా తినడానికి ఏమీ లేక అల్లాడిపోతోందని



సహాయం చేయొచ్చు కదా? నా నైజమే నిజం.." అంది విసుగ్గా.

"అంతలో పక్షులన్నీ ఒకేసారి కోలాహలంగా వచ్చి తాము తెచ్చిన గింజల్ని కాకికి, దాని పిల్లకి పెట్టాయి. "నీకు పూర్తి నయమయ్యేదాకా మేము జాగ్రత్తగా చేసుకుంటాం' అన్నాయి.

గ్రహించింది. కాని అదేం చేయగలదు? కాసేపటి తర్వాత గూటి బయటికెళ్ళి కొమ్మ మీద నుంచుని తమ బాధని మిగతా పక్షులకి తెలియజేసింది. దాని ఆవేదన ఏవీ వినలేదు. అంతేకాదు అన్నీ నిర్లక్ష్యంగా ఎగిరి వెళ్ళిపోయాయి.

చేసేదేం లేక దిగులుగా నీలిమ గూట్లోకి వెళ్ళింది. దాన్ని చూసి విషయం అర్థం చేసుకుని, "చూశావా? మనకి సహాయం చేయడానికి ఏ పక్షీ రాలేదు. అందుకే అన్నిటితో మంచిగా ఉండాలని చెప్పేది" అంది.

"అదే నిజమైతే, అన్నిటితో చెలిమి చేశావు కదా.. కనీసం నీకన్నా

"మా పిల్ల ప్రవర్తనకి కోపం వచ్చిందేమో అనుకున్నాను. చిన్నది దాన్ని క్షమించండి" అంది.

"ఛ..! చిన్నపిల్ల.. అదే మారుతుంది. మాకు కోపం లేదు." అన్నాయి.

దాంతో బుద్ధి తెచ్చుకున్న నీలిమ "అమ్మ చెప్పే మంచి మాట పెడ చెవిన పెట్టి తప్పు చేశాను. మీరు లేకపోతే ఆకలితో అలమటించి పోయేవాళ్లం. మీరంతా మా ఆత్మీయులు" అంది కన్నీళ్ళతో.

పక్షులన్నీ రెక్కలతో టపటపా చప్పట్లు కొట్టాయి.